ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 25.12.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) కార్యక్రమం ఈరోజుతో 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.
2. రాష్ట్రంలో పంచాయితీలన్నిటికీ సగటున కనీసం కోటి రూపాయిలివ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు.
3. మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం యువతకు ఆదర్శప్రాయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి అన్నారు.
4. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

--------------------------

**PM GRAM SADAK YOJNA**

భారతదేశంలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక కార్యక్రమాల్లో ఒకటైన ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) కార్యక్రమం ఈరోజుతో 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంటోంది. గ్రామాల్లో రహదారి లేని నివాసప్రాంతాలకు అన్ని కాలాలలకు అనువైన రహదారి సదుపాయం కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. 2000 సంవత్సరం డిసెంబర్ 25న ప్రారంభమైన ఈ పథకం, వ్యవసాయ అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, విద్య ఆరోగ్య సేవలందుబాటు మెరుగుదల, పేదరిక నిర్మూలన వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

**NSD**

--------------------------------

**వాజ్‌పేయి - కిషన్ రెడ్డి**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం యువతకు ఆదర్శప్రాయమని ఆయన తన జీవితాన్ని సంపూర్ణంగా దేశానికి అంకితం చేశారనీ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి అన్నారు. వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా BJP రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

**BYTE – KISHAN REDDY**

వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా గడిచిన ఏడాదిగా దేశ వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు జరిగాయన్నారు. అగ్రదేశాల బెదిరింపులకు పాల్పడ్డా, లెక్కచేయకుండా దేశ భద్రత కోసం అణు పరీక్షలకు అనుమతిచ్చి, దేశాన్ని అణుశక్తి సామర్థ్య దేశంగా నిలబెట్టారన్నారు. అనేక పథకాలతో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా, వైద్య రంగాలలో విశేష సేవలందించారని గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు , సీనియర్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**MSL**

--------------------------------

**గవర్నర్:**

భారత్ రత్న అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా సికింద్రాబాద్ లోని వాజ్ పేయి పార్క్ లో పుష్పాంజలి ఘటించే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు. అలాగే లోక్ భవన్‌లో వాజ్‌పేయికి గవర్నర్ పుష్పాంజలి ఘటించి ఈ రోజును సుశాసన *దినంగా* పరిగణిస్తున్నట్టు తెలిపారు.వాజ్ పేయి దార్శనిక రాజనీతిజ్ఞుడని, గొప్పపార్లమెంటేరియన్ అని భారత జాతీయ సమైక్యతను, ప్రజాస్వామ్యపునాదులను వారు బలోపేతం చేశారని గవర్నర్ కొనియాడారు.

**MSL**

----------------------------

**బండి సంజయ్**

రాష్ట్రంలో పంచాయితీలన్నిటికీ సగటున కనీసం కోటి రూపాయిలివ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు. హైదరాబాద్ లో ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ... ఒక్కో పంఛాయితీకి ఐదు లక్షల రూపాయిలిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయితీలకి మూడు వేల కోట్ల రూపాయిలకు పైగా వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సార్లు చెప్పారని గుర్తుచశారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి గురించి వాడిన భాష సరైంది కాదన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక BRS అధినేత కె. చంద్రశేఖర్ రావు కుటుంబం మాత్రమే బాగు పడిందన్న బండి సంజయ్, కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరగటానికి KCR కారణమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం ఆరోపణలకు సంబంధించి, విచారణను 9 వేల కోట్ల రూపాయిల అక్రమాలకే పరిమితం చేయటాన్ని మంత్రి తప్పుపట్టారు.

**MSL**

--------------------------------

**క్రిస్మస్ స్టేట్**

రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని చర్చిలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. క్రిస్మస్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

**డెస్క్**

----------------------------

**AMIT SHAH**

నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించాలని ప్రభుత్వం నిశ్చయంతో ఉన్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఒడిశా పూర్తిగా నక్సలిజం నుండి విముక్తి పొందే దశలో ఉందన్నారు. నక్సల్ విముక్త భారత్ లక్ష్యసాధనలో సాధించిన కీలక మైలు రాయి గురించి ప్రస్తావిస్తూ మంత్రి, ఒడిషాలోని కంధమాల్ లో జరిగిన కీలక ఆపరేషన్లో ఇప్పటివరకు కేంద్ర కమిటీ సభ్యుడు గణేష్ యుకేతో పాటు ఆరుగురు నక్సలైట్లు మృతి చెందినట్టు తెలిపారు.

**NSD**

---------------------------

**వాజ్ పేయ్....**

అటల్ బిహారీ వాజ్ పేయి 101 వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బిజెపి ఆధ్వర్యంలో వాజ్ పాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వాజ్ పేయి గొప్ప పరిపాలన దక్షుడు అన్నారు.

**పిటిసి, రాజన్నసిరిసిల్ల**

-----------------------------

**ఖమ్మం వాజ్ పేయి.....**

మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయ సిద్ధాంతాలను ప్రతి బిజెపి కార్యకర్త అనుసరించాలని ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

**BYTE - KOTESHWARARAO**

వాజ్ పేయి జయంతి సందర్భంగా ఈరోజు ఖమ్మంలో అటల్ సంకల్ప్ 2కే రన్ నిర్వహించారు.

**PTC, khammam**

-----------------------

**వాజ్ పేయి - రక్తదాన శిబిరం :**

వాజ్ పేయి జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా లో బిజెపి నాయకుడు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఐజ పట్టణ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

**పిటిసీ, జోగులాంబ గద్వాల**

--------------------------

## Nirmal:

అటల్ బిహారి వాజ్ పేయి భారత ప్రధానిగా ఉన్నపుడు విప్లవాత్మక నిర్ణయాలతో దేశ భద్రత, అభివృద్ధి విషయంలో తనదైన ముద్ర వేశారని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ రోజు నిర్మల్ లో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**Ptc, nirmal**

-------------------------

**PMGSY**

ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) పథకం ఈరోజుతో 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం చందుర్తి గ్రామస్తుడు సంతోష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. 2000 సంవత్సరం ఇదేరోజున

మేడిపల్లి మండలం మోత్కురావుపేట నుంచి గోవిందారం గ్రామం వరకు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం గురించి ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

**బైట్ - గ్రామస్తుడు సంతోష్ కుమార్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**--------------------------**

**అన్ని మతాల సంక్షేమం:**

అన్ని మతాల సంక్షేమం అభివృద్ధికి, ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి, వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్, చందుర్తి మండల్ ఎన్ గల్, జోగాపూర్, గ్రామాలలోని చర్చిలలో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

**పిటిసి, రాజన్నసిరిసిల్ల**

**------------------------------**

**యాదాద్రి - క్రిస్మస్ వేడుకలు**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఈ రోజు ఘనంగా జరిగాయి.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

**------------------------**

**వేములవాడ భక్తులు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పుణ్యక్షేత్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వివిధ ప్రాంతాల

నుండి తరలివచ్చిన భక్తులు భీమేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు.

**పిటిసి, రాజన్నసిరిసిల్ల**

------------------------

**యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఈ రోజు భక్తుల రద్దీ నెలకొంది. భక్తుల నృసింహ నామ స్మరణతో ఆలయ పరిసరాలన్నీ భక్తితత్త్వంతో నిండిపోయాయి.

**పిటిసి, యాదాద్రి**

----------------------

**భద్రాద్రి-అట్రాసిటీ కేసులు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

**(PTC-B. KGM)**

----------------------------

**సిరిసిల్ల-ఎగువ మానెరు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా, నీటిపారుదల శాఖ అధికారులు నీటిని విడుదల చేశారు. గంభీరావుపేట,

ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల పరిధిలోని పంటల సాగు కోసం నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

----------------------

**ట్రాఫిక్ తనిఖీలు....**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు డిసెంబర్ 31 వరకు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

**పిటిసి - హైదరాబాద్**

---------------------------